క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుంతకల్లు రూరల్: కసాపురంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జాషువా, ఎంపీపీ బీవీ మాధవి మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరవుతారన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

పెద్దపప్పూరు: సోమనపల్లి, జె.కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ,వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన జేసీ వర్గీయులు

పెద్దపప్పూరు: టీడీపీలో ఎన్నాళ్లు ఉన్నా జేసీ సోదరులు ఎలాగూ చేయూతనివ్వరని భావించిన ఆయన అనుచరులు నొస్సం కృష్ణారెడ్డి, నొస్సం ఆదినారాయణ రెడ్డి, నొస్సం సుధాకర్ రెడ్డి మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు నొస్సం లాల్‌శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీలో చేరారు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎలాంటి సమస్య వచ్చినా ఎళ్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా మరికొందరు పార్టీ కండువా కప్పుకోకపోయినా జగనన్న గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

యాడికి: మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెరిగిన పింఛన్లతో పాటు కొత్తగా మంజూరైన వారికి పింఛన్ సొమ్ము అందించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులతో పాటు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలని కోరారు.

నార్పల: మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పెరిగిన పింఛన్లతో పాటు కొత్తగా మంజూరైన వారికి పింఛన్ సొమ్ము అందించనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పీడీ యాక్ట్ నమోదు చేయాలి

పుట్లూరు: హిందూ దేవుళ్లను కించపరుస్తూ అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్, రాజేష్‌పై వెంటనే పీడీ యాక్టు నమోదు చేయాలని అయ్యప్పస్వామి భక్తులు, బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ హనుమంతుకు వినతిపత్రం సమర్పించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

గుంతకల్లు రూరల్: విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికైన గడేకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కురుబ రాజును మంగళవారం స్థానిక సైక్లింగ్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అనంతపురం జిల్లా సైక్లింగ్ అధ్యక్షుడు సోమశేఖర్, సహాధ్యక్షుడు రామప్ప, హెచ్ఎంలు మల్లికార్జున , నారాయణ రెడ్డి, కోచ్‌లు అయూబ్ ఖాన్, భాస్కర్ తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థిని అభినందించారు.

ద్వాదశి పారాయణం

గుంతకల్లుటౌన్: రాజేంద్రనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధల నడుమ ద్వాదశి పారాయణం జరిగింది. శ్రీవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న భక్తాదులు ద్వాదశి పారాయణం ముగిశాక భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రంగయ్య, కార్యదర్శి నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, సభ్యులు వెంకట్, ప్రవీణ్, సురేష్‌గుప్తా పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ

తాడిపత్రి: మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. న మంగళవారం రాత్రి మండలంలోని గంగాదేవిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలిలా వున్నాయి. గంగాదేవిపల్లిలో మంగళవారం రాత్రి భాస్కర్, లక్ష్మీనారాయణ మద్యం మత్తులో ఇసుక విషయంలో ఘర్షణ పడ్డారు. సర్దిచెప్పేందుకు వెళ్లిన గంగరాజును లక్ష్మీనారాయణ రాయితో కొట్టాడు. దీంతో వారి మధ్య రాళ్లదాడి జరిగింది. ఘటనలో గంగరాజుతో పాటు లక్ష్మీనారాయణతోపాటు బాలుడు ప్రవీణ్, గంగాధర్ గాయపడ్డారు. వీరిని తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు.

జగనన్న పాలన సువర్ణయుగం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లుగా సాగుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సువర్ణయుగాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాయలం వద్ద వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ చేశారు. ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య, ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరి సాంబశివారెడ్డి హాజరయ్యారు. మొదటగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చి హామీ మేరకు పింఛన్ సొమ్ము పెంచుతూ పోతున్నారన్నారు. ఇందులో భాగంగా జనవరి నుంచి ఒక్కొక్కరికి రూ.2750 ఇస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి తలుపు తట్టి పింఛన్ అందజేస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, గంటల తరబడి పడిగాపులు కాస్తుండేవారని గుర్తు చేశారు.

బాబు పబ్లిసిటీకి జనం బలి..

చంద్రబాబుకు పబ్లిసిటీ పిచ్చి వల్ల కందుకూరులో 8 మంది, గుంటూరులో ముగ్గురు ప్రాణాలు కోల్పోయని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. 30 వేల మందికి చీరలు పంచుతామని చెప్పి కేవలం 3వేల మందికి మాత్రమే పంచారన్నారు. సర్పంచు సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మో హన్ రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర, చామలూరు రాజగోపాల్ పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్మును పెంచారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్ముంపల్లిలో కొత్త పింఛన్‌తో పాటు పెంచిన పింఛన్లు పంపిణీ చేశారు.

పుట్లూరు: మండలంలోని శనగలగూడూరులో బుధవారం సర్పంచ్ రమాదేవి నూతన పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వైస్ సర్పంచ్ జయరామిరెడ్డి, న్యాయవాది భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పామిడి: పాళ్యంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, దిబ్బసానిపల్లిలో ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్ మంగళవారం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆత్మా కమిటీ చైర్మన్ సోమశేఖర్, నాయకులు నీలం కాంతారెడ్డి, బోయ రామాంజనేయులు, బద్రీనాయక్, ఆదినారాయణ పాల్గొన్నారు.



గార్లదిన్నెలో పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పింఛన్ సొమ్ము అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

అవ్వాతాతల ఆనందమే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లు కార్మికుల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని పుట్లూరు రోడ్డు ఏఎన్ఆర్ ఫంక్షన్ హాలులో మంగళవారం ఎమ్మెల్యే అధ్యక్షతన వైఎస్సార్ పింఛన్ పంపిణీ వారోత్సవాలు జరిగాయి. కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపాలిటీ కొత్త పింఛన్లు 295తో కలపి 10,096 మంది పింఛన్‌దారులకు రూ 2,82,88,700, రూరల్ పరిధిలో 378 కొత్త పింఛన్‌దారులతో కలపి 8,357 మందికి రూ 2,33,66,500 పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా ఒకటవ తేదీనే తెల్లవారు జామునే ఠంఛన్‌గా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, మానసిక వికలాంగులు, ఒంటిరి మహిళలతోపాలు అర్హత కల్గిన పెన్షన్ దారులందరిని నిద్రలేపి డబ్బు పంపిణీ చేస్తున్నారరన్నారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తం పెంచుతున్నారన్నారు. ఈనెల నుంచి రూ.2750 అందిస్తారన్నారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వాలన్న సంకల్పంతో సీఎం పాలన సాగిస్తున్నారన్నారు. ఇది ఓర్వలేని ప్రతిపక్షాలు పింఛన్లు తొలగిస్తున్నారని భయపెడుతున్నారని, వాటిని నమ్మవద్దని సూచించారు. వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రామమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ కురుబ రమణమ్మ, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్‌మియా, తహసీల్దార్ మునివేలు,ఎంపీడీఓ రంగారావు, కౌన్సిలర్లు పయాజ్‌బాషా, రంగనాథ్‌రెడ్డి, చిన్ననాగిరెడ్డి, మాజీ ఎంపీపీ సుంకిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం తాడిపత్రి మండలం సజ్జలదిన్నేకు చెందిన 28 మంది కొత్త పింఛన్ దారులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పింఛన్ సొమ్ము అందజేశారు. వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ రాజు, సర్పంచ్ నీరజ పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ దేవర



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: వైటీ చెరువు గ్రామంలో చెరువుకట్టపై వెలసిన గంగమ్మ దేవరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మత్స్య కారుల ఆధ్వర్యంలో నిర్వహించిన దేవరకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేయడంతోపాటు, పూలమాలలు, శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వైవీఆర్ మత్స్యకారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు పాల్గొన్నారు.

నేడు సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశం

పుట్లూరు: శింగనమల నియోజకవర్గంలోని నార్పల, పుట్లూరు, యల్లనూరు మండల కేంద్రాల్లో గురువారం గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరుకానున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

సంక్షేమ పథకాలతో ప్రజల సంతృప్తి

పెద్దపప్పూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. నామనాంకపల్లి, నారాపురం గ్రామాల్లో మంగళవారం ఆయన అదికారులు, నాయకులతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడప వద్దకూ వెళ్లి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేను కలవాలంటే నాయకుల పలుకుబడి ఉంటేనే సాధ్యమయ్యేదన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వంలో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్న ఉద్దేశంతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు స్వయంగా ఇంటి వద్దకే వచ్చి సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణం పరిష్కరిస్తున్నారన్నారు. కుల,మత రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నారన్నారు. తాను నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందబాటులో ఉంటానని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ రామూర్తిరెడ్డి, ఉపాధ్యక్షుడు రామిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, రవిప్రసాద్ రెడ్డి, సర్పంచు నొస్సం అశ్వనీ ఎంపీటీసీ నారాయణ, సీనియర్ నాయకులు వరదాయపల్లి శివారెడ్డి, చిక్కేపల్లి రామేశ్వర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వరదాయపల్లి అమర్‌నాథరెడ్డి, స్థానిక నేతలు లాల్ శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మధుసూదన్ నాయుడు, వెంకటస్వామి, దబ్బర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగిద్దాం

గుంతకల్లుటౌన్: సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేస్తామని ఐద్వా పట్టణ కార్యదర్శి బి.జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీసాయి మహిళా డిగ్రీ కళాశాల సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యారంగానికి చేసిన కృషిని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్, ఐద్వా పట్టణ అధ్యక్షురాలు రంగమ్మ, ఎస్ఎఫ్ నాయకులు కిశోర్, చందూ, జాక్, దివాన్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు: పట్టణంలోని శ్రీశంకరానంద గిరి స్వామి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కేసీ హరి సావిత్రి బాయి పూలే ధైర్యసాహసాలను వివరించారు. అనంతరం కళాశాలలోని పలువురు మహిళా అధ్యాపకురాలను ఘనంగా సన్మానించారు. డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మనందరెడ్డి. ఎన్ఎస్ఎస్ పీఓ బీ కృష్ణయ్య పాల్గొన్నారు.



గుత్తి రూరల్: తొండపాడు జెడ్పీ పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళి

గుత్తి: పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప, ఐద్వా నేతలు నిర్మల, రేణుక మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతి రోజును బాలిక అక్షరాస్యత దినంగా ప్రకటించాలని కోరారు. నాయకులు మల్లి, కవిత, నిర్మల మున్నీ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: తొండపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం శ్రీధర్‌గౌడ్ సావిత్రి బాయి పూలే గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శేషపతి, శేషయ్య, ఆంజనేయులు, వేణుగోపాల్, ఇందిర, శశిరేఖ, భారతి, విజయనిర్మల, అరుణ, అనీల్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్ : స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లోని ఎస్సీ బాలికల వసతి గృహంలో మంగళవారం ఉద్యోగ ,ఉపాధ్యాయ సామాజిక సేవా సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వక్తలు సావిత్రబాయి పూలే మహిళలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరంగయ్య, కన్వీనర్ శంకర్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, వీర భాస్కర్, వార్డెన్ రాధా తదితరులు పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు స్వగృహంలో బుధవారం సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు. ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, కృష్ణ కల్యాణ్ నాయుడు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో వలంటీర్లే కీలకం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా

బుక్కరాయసముద్రం: సంక్షేమ పథకాల అమల్లో వలంటీర్లు కీలకమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం షిర్డీ సాయిబాబ కల్యాణ మండపంలో జెడ్పీటీసీ భాస్కర్ అధ్యక్షత గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించేందుకు సీఎం జగనన్న 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయం, నాయకుడి వద్దకు వెళ్లకుండానే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. గతంలో సంక్షేమ పథకాలు టీడీపీ వారు చెప్పిన వారికే అందేవని తెలిపారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ పార్వతి, వైఎస్సార్ సీపీ నేత ఆలూరు రమణారెడ్డి, వైస్ ఎంపీపీలు రామగోపాల్, జయలక్ష్మి, కొండమ్మ, నాయకులు పూల నారాయణస్వామి, రాజశేఖర్‌రెడ్డి, సాకే రామకృష్ణ, ముత్యాలశీన, భాస్కర్‌రెడ్డి, కాలువ నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, చంద్రమోహన్, పురుషోత్తం పాల్గొన్నారు.

శింగనమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే మన లక్ష్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మంగళవారం శింగనమలలోని వాసవీ కల్యాణమండపంలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశం జరిగింది. ప్రభుత్వ విద్యసలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, త్వరలో నియమించే గృహసారథులు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. దుష్టచతుష్టయం, టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతారని, వాటిని తిప్పికొట్టాలన్నారు. డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, వైస్ ఎంపీపీలు నరసింహులు, విజయ, సర్పంచ్‌లు నాగమునెమ్మ, వెంకట్రాముడు, ఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ జయసుధ, వైఎస్సార్‌సీపీ నాయకులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నగేష్, చెన్నకేశవులు, ఎస్వీ నారాయణ, నరసయ్య, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

గార్లదిన్నె: సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో వలంటీర్లు వారధులు గా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామ వలంటీర్ల శిక్ష కార్యక్రమం నిర్వహించా రు. ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి 50 ఇళ్లకు ఒక గ్రామ వలంటీర్లు నియమించి ఇంటి వద్దకే సంక్షేమ పథ కాలు అందజేస్తోందన్నారు. గ్రామాల్లో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు గ్రామ వలంటీర్లతో పాటు కొత్తగా ప్రతి గ్రామ సచివాలయంలో ముగ్గురు కన్వీనర్లు ఎంపిక చేశామన్నారు. ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 1.60 లక్షల మందికి గ్రామ సచివాలయ ఉద్యోగాలు కల్పించారన్నారు. మూడున్నరేళ్లలో ప్రజల కోసం దాదాపు రూ.3.30 లక్షలు కోట్లు ఖర్చు చేశారన్నారు. విద్య కోసం దాదాపు రూ.50 వేల కోట్లు వెచ్చించారన్నారు. రాష్ట్రంలో పింఛన్ కోసం రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినా పచ్చ మీడియా మాత్రం రోజూ విష ప్రచారం చేస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నర్సింహయ్య పేర్కొన్నారు. టీడీపీకి పోయే కాలం దగ్గర పడిందన్నారు. చంద్రబాబు ప్రచార దాహానికి 11 మంది సామాన్యులు బలయ్యారన్నారు. సర్పంచు సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీపీ వెంకట నారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్ రెడ్డి, పాలిఏకరి కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చిత్రంలో పైలా నర్సింహయ్య

క్యాలెండర్ ఆవిష్కరణ

పామిడి: పట్టణంలోని ఎమ్మార్సీ భవన ఆవరణంలో మంగళవారం ఏపీటీఎఫ్–257 డైరీ, క్యాలెండర్‌ను ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎం లిఖిత, జెడ్పీటీసీ సభ్యురాలు శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా తహసీల్దార్ ఆర్‌వీ సుజత బాయి, మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. డీటీ జీ లక్ష్మీ నారాయణరెడ్డి, ఆ సంఘం నాయకులు, బీవీ రమణ, రామాంజనేయులు, సుంకప్ప, మల్లికార్జున, సతీష్, సలీమ్‌బాషా, పుష్పలత పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్: స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం యూటీయఫ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవిష్కరించారు. యూటీయఫ్ జిల్లా కార్యదర్శి రఘురామయ్య, నాయకులు శ్రీరాములు, నాగన్న, చెన్నారెడ్డి, రాముడు, రాజేష్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, మారుతీ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఎంఈఓ గురుప్రసాద్ ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సూర్యుడు, జిల్లా కార్యదర్శి చలపతి, చంద్రశేఖర్, బాల్జీ నాయక్ ఉన్నారు.

సంచారజాతులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

గుంతకల్లుటౌన్: అన్ని రంగాల్లో వెనుకబడిన సంచారజాతులకు రాజ్యాంగ బద్ధంగా ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ఏపీ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్‌టీసీ బస్టాండ్ వద్ద సంచారజాతుల విముక్తి దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జవసత్వాలను చాటే సంప్రదాయాలు, ఆచారాలు, తోలుబొమ్మలాటల ద్వారా సంస్కృతిని కాపాడుతూ వినోదాన్ని పంచిన సంచారజాతుల జీవితాలు నేడు దుర్భరంగా మారాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా నేటికీ తమకు సామాజిక న్యాయం జరగలేదని చెప్పారు. సంచార జాతుల వృద్ధి కోసం సంక్షేమ మండలి, ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు. రక్షణ కోసం ప్రత్యేక అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షుడు జమ్మన్న, ఎంబీసీ ఫెడరేషన్ డైరెక్టర్ జోగివెంకటేష్, సీపీఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

గుంతకల్లు: పట్టణంలో మంగళవారం కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న నలుగురుని అరెస్టు చేసి 370 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు టూటౌన్ సీఐ గణేష్ తెలిపారు.

మీ సేవా కేంద్రం నిర్వాహకుడిపై దాడి

గుత్తి: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న మీ సేవా కేంద్రం నిర్వాహకుడు సతీష్‌పై మంగళవారం మాధవయ్య అనే వ్యక్తి దాడి చేసి కొట్టాడు. వివరాలు.. ఊబిచెర్ల గ్రామానికి చెందిన మాధవయ్య మూడు మాసాల క్రితం సతీష్ మీ సేవ కేంద్రంలో తన కుమారుని ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేశాడు. ఆధార్ కార్డు వచ్చింది. పేరు స్పెల్లింగ్ తప్పు ఉంది. పేరును సరి చేయాలని మాధవయ్య మీ సేవ కేంద్రానికి వచ్చాడు. పేరు సరి చేయాలంటే రూ. 150 ఫీజు చెల్లించాలని సతీష్ చెప్పాడు. దీంతో కోపంతో ఊగిపోయిన మాధవయ్య సతీష్‌పై దాడి చేశాడు. ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సంక్షిప్త సమాచారం

పెన్నాకు నీరు విడుదల

పెద్దపప్పూరు: చాగల్లు ప్రాజెక్టు నుంచి మంగళవారం దిగువ పెన్నానదికి మూడుగేట్ల ద్వారా 6 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు హెచ్చెల్సీ డీఈ రాఘవేంద్రరావు తెలిపారు. అశ్వర్థనారాయణ స్వామి క్షేత్రం వద్ద కాజ్వేపై నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో రాకపోకలు సాగకుండా ఇరువైపులా మట్టికట్టలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్, ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

తాడిపత్రి అర్బన్: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సెబ్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఇసుక తరలిస్తున్న తలారి విష్ణు, చిన్న కుళ్ళాయప్ప, దస్తగిరి, పెద్దిరాజును అదుపులోకి తీసుకుని ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు.

సచివాలయ సిబ్బందికి నోటీసులు

నార్పల: బయోమెట్రిక్ సరిగా వేయని మండల కేంద్రంలోని సచివాలయం– 2, 3 సిబ్బందికి మంగళవారం షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎంపీడీఓ దివాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు.

ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

గుత్తి: ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలని కార్యకర్తలు, నాయకులకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీర భద్రయ్య, మండల కార్యదర్శి రామదాసు, సహాయ కార్యదర్శులు రమేష్, మధు, మాబు, సీనియర్ నాయకులు ఎరుకలప్ప, డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

పామిడి: వెంగమనాయుడు కాలనీకి చెందిన గ్యాస్ బాధితులు లక్ష్మీదేవి బాలిరెడ్డిని మంగళవారం ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు పరామర్శించారు. వారం రోజుల క్రితం గ్యాస్ సిలిండర్ లీకేజీతో లక్ష్మీదేవి, బాలిరెడ్డి దంపతులు గాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సుధాకర్, పీటర్ విజయ్, శివ, శీనా, గోవిందు, నాగార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.